ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




బాపట్ల జిల్లా వార్తలు

7

మంగళవారం 9 ఏప్రిల్ 2024



నేడే ఉగాది పర్వదినం.. క్రోధి నామ సంవత్సరం పేరిట నూతన ఏడాదిలోకి అడుగు.. ప్రతి ఏడాది ఈ పండుగ పేరిట పంచాంగం శ్రవణం నిర్వహించడం రివాజు కాకపోతే ఇది ఎన్నికల ఏడాది కావడంతో ఈ పంచాంగ పఠనంపై ఎనలేని ఆసక్తి.. అటు ప్రజలకు ఇటు నేతలకు అందరికీ క్రోధి నామ సంవత్సరం ఎన్నికల ఫలితాలపై ఏం చెబుతుందో అనే ఉత్కంఠ.. ఎప్పుడూ లేని విధంగా గడిచిన ఉగాదుల్లో చెప్పిన పంచాంగాల్లో ఎన్ని నిజమయ్యాయో అంటూ లెక్కలు తీస్తూ విపరీతమైన టెన్షన్‌లో అభ్యర్థులు ఉన్నారు.



తప్పదు.. తాగించెయ్!

- మద్యం దుకాణ ఉద్యోగులపై అధికారుల ప్రతాపం
- రెండున్నరేళ్లుగా షాపుల్లో మగ్గిపోయిన నాసిరకం మద్యం
- ఎన్నికల ప్రచారాల్లో తోసేయాలని విశ్వ ప్రయత్నం
- ప్రభుత్వం మారితే తిప్పలు తప్పవన్న ఆందోళనలో అధికారులు
- ఒక్కో షాపులో నేడు 600 నుంచి 1200 కేసులు
- వాటిని అమ్మకుంటే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని బెదిరింపులు

నిల్వ మద్యం.. అమ్మాల్సిందే!



లిక్కర్ షాపులో మద్యం కేసుల బారులు

ఎక్సైజ్ పోలీస్: పాత స్టాకు ఎప్పటికి అప్పుడు అమ్మమని చెబుతున్నాం. ఎందుకు అమ్మట్లేదు.

షాపు ఉద్యోగి: మేం అన్ని బ్రాండ్ల సేల్‌కు పెడుతున్నాం సార్. కానీ ఎవరూ తీసుకోవడం లేదు సార్.

పోలీస్: ఇదే మాట రేపు అధికారులకు కూడా చెప్పు. వాళ్లే చూసుకుంటారు.

షాపు ఉద్యోగి: కాదు సార్! నేను వాళ్లతో చెప్పలేను కదా సర్!

పోలీస్: అయితే మేం ఇబ్బంది పడాలా? ఇందాక ఒక షాపు అతడు అలాగే చెబితే చేతైతే చెయ్.. లేకపోతే వెళ్లిపో అన్నారు సార్! నీ ఇష్టం..

- ఇదీ జిల్లాలో మద్యం షాపు ఉద్యోగులను నాసిరకం నిల్వ మద్యం అమ్మాలని ఎక్సైజ్ పోలీసులు బెదిరిస్తున్న తీరు. దీంతో ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారు.

● ఏమ్మా పాత స్టాకు సేల్‌కి ఎందుకు పెట్టడం లేదు? పాత బ్రాండ్లు కూడా సేల్‌కు పెట్టండి. ముందు ఇవి అమ్మండి. అప్పటి వరకూ మిగతా బ్రాండ్లు ఏవీ పెట్టవద్దు. మిగతా బ్రాండ్లు ఒక్క బాటిల్ పోయినా ఒప్పుకోను. సాయంత్రం మీరు వేసే షీటు చూస్తాను. తేడా వస్తే ఒప్పుకోను-

- ఇది రెండురోజుల క్రితం ఎక్సైజ్ ఈఎస్ ఒక షాపు సూపర్‌వైజర్‌కు చేసిన హెచ్చరిక!

గుంటూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నాసిరకం మద్యం అమ్మల్సిందేనంటూ మద్యం షాపుల ఉద్యోగులపై గత కొంతకాలంగా చేస్తున్న ఒత్తిడి తారాస్థాయికి చేరింది. నేరుగా జిల్లాస్థాయి అధికారులే ఈ బెదిరింపులకు దిగుతున్నారు. నిల్వ బ్రాండ్లు అమ్మాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. మరో వైపు నిల్వ మద్యం అమ్మకానికి పెడితే ఆ బ్రాండ్లను మందుబాబులు ముట్టుకోనైనా ముట్టుకోవడం లేదు. దీంతో ఉద్యోగుల పరిస్థితి కరవమంటే కప్పకు కోపం.. విడవ మంటే పాముకు కోపం అన్న చందంగా పరిస్థితి తయారయింది. అధికారుల మందలింపులు, బెదిరింపులు వారికి నిత్యకృత్యంగా మారిపోయి, ఏం చేయాలో తెలియని స్థితిలో సతమతమవుతున్నారు.

భారీగా పేరుకు పోయిన నాసిరకం మద్యం నిల్వలు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ పేరుతో రిటైల్ షాపులన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చింది. అప్పటి వరకూ ఉన్న బ్రాండ్లను తీసేసి ఊరు, పేరు లేని కొత్త బ్రాండ్లను పరిచయం చేసింది. అందుకోసం వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. దాన్ని అవకాశంగా తీసుకున్న ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు మరికొన్ని నాసిరకం బ్రాండ్లను ప్రోత్సహించారని తెలుస్తోంది. కమీషన్లకు కక్కుర్తి పడి ఆ బ్రాండ్లను ఇష్టారాజ్యంగా షాపులకు తరలించారు. దీంతో ఒక్కో షాపులో పరిమితికి మించి నాలుగైదు రెట్లు మద్యం కేసులు నిల్వలు పడి వున్నాయి.

ఒక్కో షాపులో వేల కేసులు...

ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ఒక్కో రిటైల్ షాపు నిల్వ పరిమితి 280 నుంచి 350 మద్యం కేసులు మాత్రమే. ఒక షాపులో గరిష్టంగా 350 కేసులకు మించి మద్యం నిల్వ వుండకూడదు. కానీ ప్రస్తుతం గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఏ షాపులో చూసినా 40 లక్షల నుంచి కోటి రూపాయల విలువ చేసే 600 నుంచి 1200 మద్యం కేసులు, బీరు 25 నుంచి 60 కేసులు, నిల్వ వున్నట్లు తెలుస్తోంది. రాయల్ లైట్, ఓషన్ బ్లూ, అంబర్ హార్స్, 9 సీ హార్సెస్, ఒరిజినల్ ఛాయ్స్, సథరన్ బ్లూ, గోల్డెన్ స్ట్రైప్స్ విస్కీ, బ్రాందీ వంటి బ్రాండ్లు వందల కేసుల్లో నిల్వలు పడి వున్నాయి. ఇప్పుడు ఆ నిల్వలను అమ్మాలని అధికారులు ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారు.

ఇండెంటుతో సంబంధం లేకుండా సరఫరా..

సాధారణంగా ఒక షాపులో ఏ బ్రాండు ఎక్కువగా నడుస్తోంది. ఏ బ్రాండు ఎక్కువగా నడవడం లేదు అనేదాన్ని బట్టి షాపు సూపర్‌వైజర్ లిక్కర్ డిపోలకు ఇండెంట్ ఇస్తారు. కానీ దాంతో సంబంధం లేకుండా అధికారులు నాసిరకం మద్యాన్ని సరఫరా చేశారు. అవి నడవడం లేదని షాపు సిబ్బంది చెప్పినా పట్టించుకోకుండా వాటిని సరఫరా చేశారు. ఆ బ్రాండ్లు ప్రాణాంతకంగా మారడంతో మందుబాబులు వాటివైపు తిరిగి కూడా చూడలేదు. చేసేదేమీ లేక షాపు ఉద్యోగులు వాటిని పక్కనపెట్టి ఊరుకున్నారు. ఇలా రెండు ఏళ్లకు పైగా నిల్వలు మద్యం కేసులు పేరుకుపోయాయి. వాటిలో చాలా వరకూ ఇప్పుడు రంగు మారిపోయాయని సిబ్బంది చెబుతున్నారు. వాటిని అమ్మాలంటే వణికిపోతున్నారు. అధికారులు మాత్రం అమ్మి తీరాల్సిందేనంటూ పీక మీద కత్తి పెట్టి బెదిరిస్తున్నారు. అసలే నాసిరకం మద్యం. అందులోనూ ఏళ్ల తరబడి నిల్వ వున్న మద్యం కావడంతో దాన్ని విక్రయించేందుకు ఉద్యోగులు జంకుతున్నారు. ప్రాణాంతకంగా మారిన ఆ మద్యం తాగి మందుబాబులకు ఏమైనా జరిగితే ఆ నేరం తమ మీదకే వస్తుందని వారు భయపడుతున్నారు. ఇదిలా వుండగా అధికారులు ఒత్తిడి అంతకంతకూ పెంచుతూ వున్నారు. ఉద్యోగాలు పోతాయని బెదిరిస్తున్నారు. అయినా సరే ఈ మద్యం అమ్మడం తమ వల్ల కాదని, ఉద్యోగాలు మానుకోవడమే శ్రేయస్కరమని మెజారిటీ ఉద్యోగులు భావిస్తున్నారు.

ఎన్నికల హడావుడిలో సొమ్ము చేసుకునే యత్నం

మే 13న రాష్ట్రంలో సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దాన్ని అనువుగా చేసుకుని నిల్వ మద్యాన్ని సొమ్ము చేసుకోవాలని ప్రభుత్వం, అధికారులు భావిస్తున్నట్లుగా తెలియ వస్తోంది. ఎన్నికల ప్రచారాల సమయంలో పెరిగే మద్యం డిమాండును ఆసరా చేసుకుని నిల్వ మద్యాన్ని అమ్మేయాలని అధికారులు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు ప్రభుత్వం మారితే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందన్న భయం, ఒప్పందం చేసుకున్న డిస్టిలరీల నుంచి వచ్చే ఒత్తిడి తదితర అంశాల దృష్ట్యా నిల్వ మద్యాన్ని మందుబాబుల గొంతులో ఎలాగోలా పోసేయాలి. వాటిని కాసులుగా మార్చుకోవాలని అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఇది తమ ప్రాణాల మీదకు వస్తుందేమోనని ఉద్యోగులు భయపడిపోతున్నారు.

ఉగాది వేళ... ఎన్నికలలో!



- క్రోధి నామ సంవత్సరంలోకి నేడే ప్రవేశం
- పొలిటికల్ పంచాంగంపై సర్వత్రా ఆసక్తి
- కిందటి పంచాంగం శ్రవణాలను తిరగేస్తున్న నేతలు
- జోస్యాలు ఎన్ని నిజమయ్యాయో అంటూ లెక్కలు
- కొత్త ఆశలకు ఈ ఉగాది పునాది కావాలంటున్న టీడీపీ

బాపట్ల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ ఇప్పటికే నేతలు ప్రచారం జోరు పెంచి కోపతాపాలకు లోనవుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ హీట్ మరింత పెరిగి విమర్శల ధాటి పెరగనుంది. క్రోధం అంటే కోపం.. సరిగా ఎన్నికల మూడ్‌కు సరిపోయే విధంగా యాదృచ్ఛికంగా ఈ ఏడాదిని క్రోధి నామ సంవత్సరంగా పేర్కొనడం గమనార్హం. శోభకృత్ నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి క్రోధి నామ సంవత్సరంలోకి మంగళవారం తెలుగు ప్రజలు అడుగుపెట్టనున్నారు.

అన్ని రుచులను స్వీకరిస్తారా లేక...

ఎన్నికల ఏడాది కావడంతో నేతలకు ఏరుచి మిగులుతుందో అనే లెక్కలు ఇప్పటికే వేస్తున్నారు. ఎవరికి వారు క్రోధి నామ సంవత్సరం తమకు గెలుపును అందించి తమకు తీపిని మిగిలిస్తుందనే భావిస్తున్నారు. ఓటర్లు మాత్రం ఇప్పటికే ఓ నిర్ణయానికి రాగా ఉగాది పర్వదినం రోజు దానిని మరింత దృఢ పరచుకుని ఎవరికి చేదుగుళిక ఇవ్వాలో తేల్చేసుకుని దానిని మనసులో పదిలంగా భద్రపరచుకుని పోలింగ్‌రోజు అందించనున్నారు. ఇప్పటికే పాలకపార్టీ ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అన్నీ రుచులను సమపాళ్లలో రంగరించ లేకపోయామనే అంచనాకు వచ్చింది. దీంతో అయిష్టంగానే ఉగాది షడ్రుచుల పచ్చడిని తీసుకోవడానికి సిద్ధమయినట్లు కనిపిస్తోంది.

ఉగాదిని ప్రచారంలోకి జొప్పిస్తూ...

జిల్లాలో అధికార వైసీపీ క్రోధినామ సంవత్సరం మిగల్చబోయే చేదును తలచుకుని డీలా పడుతుంటే మరో వైపు టీడీపీ మాత్రం నూతన ఏడాది ఉగాదిని ప్రజల భవిష్యత్తుతో ముడిపెడుతూ వారిని ఆలోచింప చేసే విధంగా నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ ఉగాది ఆంధ్రుల ఆశలకు పునాది వంటిదని, ఓటర్లు ఆలోచించి కూటమికి ఓట్లు వేయాలని తద్వారా రోజూ ఉగాదే వస్తుందని లేకపోతే ఆంధ్రప్రదేశ్ కు గోదారి ఖాయమనే ఎన్నికల ప్రచారాన్ని ఓటరు మహాశయల ముందుకు తీసుకెళుతున్నారు.

పార్టీ కార్యాలయాల్లో జోరుగా పొలిటికల్ పంచాంగం...

గతేడాదితో పోలిస్తే దాదాపు ప్రతి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం జరపడానికి పార్టీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎవరికి వారు పొలిటికల్ పంచాగం తమకే అనుకూలమని చెప్పించుకోవడానికి తహతహలాడుతున్నారు. అతి కొద్దిమంది నేతలు మాత్రం పంచాంగ శ్రవణంలో తమ జోక్యం లేకుండా ఉన్నది ఉన్నట్లు వివరించాలని చెప్పినట్లు తెలుస్తోంది. మరో వైపు గత ఉగాదిల్లో చెప్పిన పంచాంగ శ్రవణాల్లో ఎన్ని నిజమయ్యాయో అనే లెక్కలు కూడా కొంతమంది నేతలు తీస్తూ ప్రచారాన్ని పక్కన బెట్టి బిజీబిజీగా గడుపుతున్నారు.

ఈ ఏడాది తమదే...

క్రోధి నామ సంవత్సర ఉగాది కచ్చితంగా తమదేననే ధీమాను టీడీపీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది ఉగాదితో పోలిస్తే ఈ ఉగాది తమకు ఎంతో ప్రత్యేకమని తెలుగుదేశం అంటోంది. వైసీపీ పాలనపై ఉన్న మబ్బులు విడిపోయి ఓటర్లంతా తమకే పట్టం కట్టాలనే స్థిర నిర్ణయాన్ని ఉగాది వేళ ప్రజలంతా తీసుకోబోతున్నారని తేల్చి చెబుతున్నారు. షడ్రుచులు కలిస్తేనే ఉగాది పచ్చడికి అర్థమని, అదే విధంగా పాలనలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తూ, సకల రంగాలను తిరిగి గాడిన పెట్టగలిగేది కూటమి ప్రభుత్వమేననే నిర్ణయానికి ఓటర్లు వచ్చేశారని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(మంగళవారం)

సహరీ (ఉదయం) 4.40 (బుధవారం)

అభివృద్ధి..సంక్షేమానికి ప్రాధాన్యం

- కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కృష్ణప్రసాద్, కొండయ్య

చీరాల, ఏప్రిల్ 8 : అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ, సంపద సృష్టికర్త చం ద్రబాబు సారథ్యంలో ముందుకు సాగుతామని టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. సప్తగిరి లాడ్జి కాన్ఫెరెన్స్ హా లులో సోమవారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యతో కలిసి విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి. అభివృ ద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞ ప్తి చేశారు. నియోజక వర్గంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కుందేరు, రొంపేరుల లో ఆక్రమణల తొలగింపు, ఆధునికీకరణకు ప్ర త్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. చేనేతలకు, దళితులకు, రైతులకు, వ్యాపారులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామన్నారు. నేతన్నలకు మెగాటెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వాడరేవులో హార్బర్ నిర్మాణంతో పాటు, రైలు మార్గానికీ చర్యలు చేపడతామన్నారు. పరిశ్రమల స్థాపనకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. త ద్వారా ఉత్ప త్తులు, విక్రయాలపై వచ్చే జీఎస్టీతో అభివృద్ధి, సంక్షే మం ఎక్కడ కుంటుపడకుండా ముందుకు సాగుతా మన్నారు. హైటెక్ సిటీ నిర్మాణం నేపథ్యంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన కు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో పూ ర్తిచేసి సాధించిన సత్ఫలితాలను కృష్ణప్రసాద్ వివ రించారు. అదే స్ఫూర్తితో పనిచేస్తామన్నారు. జగన్‌రె డ్డి పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతి, ఆర్థిక స్థితిగ తులు కుంటుపడ్డాయన్నారు. దీంతో నగటు మనిషి జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుర్తులైన సైకిల్‌కి ఓట్లు వేసి తమను గెలిపించాలని కోరారు. సమావేశంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు నాతాని ఉమామ హేశ్వరరావు, గౌరీ అమర్‌నాథ్, బీజేపీ నేత మువ్వల వెంకటరమణరావు, జనసేన నేత ఆలా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి అభ్యర్థులు కృష్ణప్రసాద్, కొండయ్య

అప్పుల బాధతో దంపతులు మృతి

బాపట్లరూరల్, ఏప్రిల్ 8: అప్పుల బాధతో పురుగు మందు తాగి దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన కోయ విష్ణు ప్రసాద్ (48), భార్య కోయ వరలక్ష్మీ (38) గ్రామంలో ఎరువుల దుకాణం నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. అయితే ఆర్థిక సమస్యల వలన అప్పులు పెరిగిపోవటంతో తన నివాసంలో ఇద్దరు పురుగు మందు తాగి అప్పుల బాధతోనే ఆత్మహత్యచేసుకుంటున్నామని సూసైడ్ లెటర్ తన జేబులో పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరికి నాని అనే ఒక కుమారుడు ఉన్నాడు. నాని ఇంటర్మీడియట్ చదువుతున్నారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల, ఏప్రిల్ 8: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రి సేకరణ, కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సిబ్బంది తరలింపు కొరకు వాహనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లు మూడురోజులలో సిద్ధం చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ నివేదికలు ఎప్పటికప్పుడు కమిషన్‌కు పంపాలన్నారు. సీవిజిల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి విధి నిర్వహణలో ఉండే ఉద్యోగుల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆయన పలుసూచనలు చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, అడిషనల్ ఎస్పీ టీడీ విఠలేశ్వరరావు, ఆర్‌వోలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



రిటర్నింగ్, నోడల్ అధికారులతో సమావేశమైన కలెక్టర్ పి.రంజిత్‌బాషా



సీఐ మంగారావుకు ఫిర్యాదు అందజేస్తున్న భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి శ్రీధర్

టీడీపీ కార్యాలయ దహనంపై ఫిర్యాదు

● ఎమ్మెల్యే శంకరరావు అనుచరులే నిందితులు : టీడీపీ నేతలు

క్రోసూరు, ఏప్రిల్ 8: క్రోసూరులో టీడీపీ కార్యాలయం దహనం ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని టీడీపీ పెదకూరపాడు ఇన్‌చార్జి, కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఇద్దరు వ్యక్తులను తమ కార్యకర్తలు గుర్తించారని, వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ సీఐ మంగారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై వీఆర్‌వో నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్టు క్రోసూరు ఎస్‌ఐ మహమ్మద్ షఫీ తెలియ జేశారు. 7వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు టీడీపీ కార్యాలయం వద్ద వేసిన చలువ పందిరిని తగుల బెట్టినట్టుగా తమ దృష్టికి వచ్చిందని, ఆ సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నానని వీఆర్‌వో రిపోర్టు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.

ఎమ్మెల్యే అనుచరులే టీడీపీ కార్యాలయాన్ని తగుల బెట్టారు

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు అనుచరులు క్రోసూరులోని టీడీపీ కార్యాలయాన్ని తగులబెట్టారని టీడీపీ కార్యకర్తలు మన్నెం అనీల్, మన్నెం బ్రహ్మాంలు సోమవారం పోలీసులకు ఫిర్యాదుచేశారు. వైసీపీకి చెందిన బొంతు రవీంద్రనాథ్‌చౌదరి, వడ్డె కృష్ణారెడ్డి అనే ఇద్దరు రెండు పెట్రోల్ బాటిళ్లతో కార్యాలయం మీదకు వచ్చారని, పెట్రోల్ చల్లుతుండగా తాము అడ్డుకోబోయామని, ఆసందర్భంలో తమను చంపుతామని బెదిరించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన కుమారుడు కళ్యాణ్‌లు ఉన్నారని, టీడీపీ కార్యకర్తల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య శాఖ లో డెప్యూటేషన్లు రద్దు

గుంటూరు సిటీ, ఏప్రిల్ 8: కడుపులో నీళ్ల కదలకుండా లక్షలు కుమ్మరించి కోరుకున్న చోట ఉద్యోగ నియామకాలు (తాత్కాలిక బదిలీ) పొందిన వైద్య ,ఆరోగ్యశాఖ ఉద్యోగులపై పిడుగు పడింది. ఆ శాఖలోని అన్ని స్థాయిలో ఉన్న డెప్యూటేషన్లు(తాత్కాలిక బదిలీ) రద్దు చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం ఉదయం 11 గంటల లోపు డెప్యూటేషన్లు పొందిన ఉద్యోగులను వారి స్వంత ప్రదేశాలకు పంపివేయాలని ఆదేశించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 225 మంది ఉద్యోగులు డెప్యూటేషన్లు పై ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్నారు. వీరిలో చాలా మంది డాక్టర్లు, సీనియర్ అసిస్టెంట్‌లు, స్టాఫ్ నర్సులు, ఇతర కింది స్థాయి సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వ పెద్దల అండదండలతో చాలా మంది సొంత స్థానాల్లో కాకుండా కోరుకున్న చోట విధులు నిర్వహించే విధంగా ఉత్తర్వులు పొందారు. చాలా మంది ఉద్యోగులు ఈ డెప్యూటేషన్లు కోసం లక్షల రూపాయలు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది.ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలతో ఆయా జిల్లాల అధికారులు ఆఘమేఘాల మీద డెప్యూటేషన్లు రద్దుకు జాబితాలు సిద్ధం చేస్తున్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

● ఇఫ్తార్ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని

● ముస్లింలకు అండగా నిలిచేది టీడీపీయే : నసీర్



ఇఫ్తార్‌లో ముస్లిం పెద్దలతో పెమ్మసాని, నసీర్‌లు

గుంటూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ అని గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పొన్నూరు రోడ్‌లోని బీ కన్వెన్షన్ హాల్లో సోమవారం సాయంత్రం నిర్వహించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ ముస్లింల ఇఫ్తార్ ధావత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఉపవాస దీక్ష విరమణ, నమాజ్, దువా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నగరంలోని ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఖురాన్ ఆవిర్భవించిన ఈ పవిత్ర మాసాన్ని రంజాన్‌గా ప్రవక్త ఆదేశానుసారం జరుపుకుంటారన్నారు. కఠిన ఉపవాస దీక్షలను అవలంబించడం ముస్లింల గొప్పతనమన్నారు. పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన ఈ మాసంలో ఖురాన్‌లోని ఓర్పు, సహనం, దాన గుణం, కుల మతాలకు అతీతంగా సహపంక్తి భోజనాలుచేయడడమే విషయాలు తాను తెలుసుకున్నానన్నారు. అనంతరం గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను మైనారిటీలకు చంద్రబాబు నాయుడు అందించారని, టీడీపీ నాయకత్వంలో ముస్లింలకు భద్రత ఉందని, ఉంటుందని తెలిపారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి అనేక కార్యక్రమాలతో ముస్లింలకు అండగా నిలిచిన టీడీపీని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఎన్నికల కోడ్‌ను ఖాతరు చేయని జగన్ అండ్ కో

● యరపతినేని, ఎమ్మెల్సీ జంగా



విలేకరులతో మాట్లాడుతున్న యరపతినేని, ఎమ్మెల్సీ జంగా తదితరులు

పిడుగురాళ్ల, ఏప్రిల్ 8: రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలని గురజాల ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు కోరారు. సోమవారం పిడుగురాళ్లలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. యరపతినేని మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం జగన్, వైసీపీ నేతలు ఎన్నికల నిబంధనలను పట్టిం చుకోవడం లేదన్నారు. 'రాష్ట్రంలో అభివృద్ధి లేదు.. తీసుకొస్తాం, లిఫ్ట్ ఇరిగేషన్‌లు లేవు.. ఏర్పాటుచేస్తాం' అని హామీలిచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు, ఆయన అనుచరగణంతో హత్యారాజకీయాలను ప్రోత్సహించారన్నారు. అలాగే వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గ పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలు ఎదురుచూ స్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి 25 ఎంపీలు, 151 ఎమ్మెల్యే స్థానాల్లో గెలుపొందితేనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఏ ముఖ్యమంత్రి పాలించినా అభివృద్ధిలో పోటీపడ్డారేకానీ అప్పులతో పోటీపడి రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టితోపాటు ఖనిజ సంపదలను జగన్‌అండ్‌కో దోచేస్తున్నారని, బడుగు బలహీనవర్గాలకు జగన్, వైసీపీ చేసిందేమీలేదని, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు అవసరం ఎంతో వుందని స్పష్టం చేశారు.



ఇఫ్తార్ వడ్డిస్తున్న శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి

రంజాన్ మాసం మానవాళికి ఆదర్శం

● ఇఫ్తార్‌లో కూటమి అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, ఏప్రిల్ 8: రంజాన్‌మాసం మానవాళికి ఆదర్శమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలు అన్నారు. పట్టణంలోని తూర్పు బావి బజారులోని రెహమానియా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం భోజనం వడ్డించారు. అనంతరం లావు మాట్లాడుతూ ముస్లింలకు సరైన గుర్తింపు, సంక్షేమం అందించింది టీడీపీ మాత్రమే అన్నారు. మళ్లీ ఆయా సంక్షేమ పథకాలు అందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. విందులో సుమారు 3 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. కార్యక్రమంలో యాగంటి మల్లికార్జునరావు, ధారునాయక్, యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, మందలపు రామకృష్ణ, బ్రుంగా లింగయ్య, మదార్, సుభాని, బాబుఖాన్, నాగూర్‌బాషా, షైన, జబ్బార్, అల్లాభక్షు, జానీబాషా, ఖాసీం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో న్యాయవాది మృతి

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 8: నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో న్యాయవాది నంబూరు కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్వరరావు మంగళగిరి, గుంటూరు కోర్టులలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. సోమవారం ఉదయం గుంటూరు కోర్టులో విధులకు హాజరయ్యారు. అనంతరం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి మీద తిరిగి వెళుతూండగా యూనివర్సిటీ వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టిం ది. ఈప్రమాదంలో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్వరరావు మృతికి గుంటూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

10, 11 తేదీల్లో ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరు మీదగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెంబరు. 07001 విజయవాడ-హుబ్లీ ప్రత్యేక రైలు ఈనెల 10న బుధవారం మధ్యాహ్నం 2.30కి బయలుదేరి 3.30కి గుంటూరు, 4.16కి నరసరావుపేట, 5.03కి వినుకొండ, మరుసటిరోజు ఉదయం 7.10కి హుబ్లీ చేరుకొంటుంది. నెంబరు. 07002 హుబ్లీ - విజయవాడ రైలు ఈ నెల 11వ తేదీన ఉదయం9.25కు బయలుదేరి రాత్రి 9.43కి వినుకొండ, 10.10కి నరసరావుపేట, 11.35కి గుంటూరు, అర్ధరాత్రి దాటాక 1గంటకు విజయవాడ చేరుకొంటుందన్నారు. అలానే నెంబరు. 07169 నరసపూర్ - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి రాత్రి 10.40కి గుంటూరు, 11.23కి సత్తెనపల్లి, 11.55కి పిడుగురాళ్ల, మరుసటి ఉదయం 4.50కి సికింద్రాబాద్ చేరుకొంటుందని తెలిపారు. ప్రతీ బుధవారం బయలుదేరే నెంబరు. 07695 సికింద్రాబాద్ - రామనాథపురం రైలుని ఈ నెల 10 నుంచి 24వ తేదీ వరకు, ప్రతీ శుక్రవారం బయలుదేరే నెంబరు. 07696 రామనాథపురం - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 12 నుంచి 26వ తేదీ వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు.

సాగర్ కుడికాలువకు తాగునీరు ..

విజయపురిసౌత్, ఏప్రిల్ 8: తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి కాలువకు అధికారులు నీటిని విడుదల చేశారు. సోమవారం కృష్ణానది యాజమాన్య బోర్డు ఈఈ శివ శంకరయ్య పర్యవేక్షణలో 5, 7 గేట్ల నుంచి నీటిని ప్రాజెక్ట్ ఈఈ శ్రీహరి విడుదల చేశారు. రోజుకు 5500 క్యూసెక్కుల చొప్పున పది రోజులపాటు 5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళీధర్, జేఈ బాబుమియా పాల్గొన్నారు.

గంజాయి కేసులో

నిందితుడికి పదేళ్ల జైలు

గుంటూరు(లీగల్), ఏప్రిల్ 8: ఇంట్లో గంజాయి నిల్వ ఉంచిన కేసులో మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామ శాంతిపాలెంకు చెందిన రామచంద్రపు బుల్లియ్య అనే నిందితునికి పదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తూ ఒకటవ అదనపు జిల్లా జడ్జి సీహెచ్ రాజగోపాలరావు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తెనపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రమేష్, ఎస్‌ఐ కే రవికుమార్‌లు 2017నవంబరు 22 మధ్యవర్తులతో కలిసి నిందితుడు బుల్లియ్య ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక గోనె సంచిలో 21.1 కిల్లో గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బుల్లియను నవంబరు 28న అరెస్టు చేశారు. కోర్టులో ఏపీపీ తన్నీరు సాంబశివరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు. విచారణ అనంతరం బుల్లియ్య పై నేరం రుజువు కావడంతో పదేళ్ల జైలు శిక్ష, రూ.1లక్ష జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

కిడ్నాప్ కేసులో

నిందితుడికి జీవిత ఖైదు

గుంటూరు(లీగల్), ఏప్రిల్8: వైద్య విద్యార్థినిని కిడ్నాప్‌చేసి తండ్రి నుంచి డబ్బు గుంజాలని చూసిన గ్యాంగ్‌లో నిందితుడైన కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన మంద రవి కు జీవిత ఖైదు విధిస్తూ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి రుద్రపాటి శరత్ బాబు సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. విజయవాడ సూర్యారావుపేటలోని ఓ వైద్యుడి కుమార్తె ఎన్నారై మెడికల్ కళాశాలలో చదువుతుంది. ఆమె రోజు కళాశాలకు కారులో వచ్చి వెళ్ళేది. ఈ కారుకు పిన్నెబోయన ప్రసాద్ అనే వ్యక్తి డ్రైవర్‌గా పని చేసేవాడు. ఈ ప్రసాద్ తన స్నేహితులైన మంద రవి, ఉయ్యూరు ఆలీ, పరిమి నాగరాజు, రాణి మేకల వెంకన్న అనే వారితో కలిసి తమ యజమాని కుమార్తెను కిడ్నాప్ చేసి డబ్బు వసూలు చేయాలని పథకం రచించాడు. పథకంలో భాగంగా 2017 జూన్ 8న సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో మంద రవి ఉయ్యూరు ఆలీ పరిమి నాగరాజు వెంకన్నలు కారులో ఎక్కి ఆమెను బంధించి కిడ్నాప్ చేశారు. అనంతరం ఆమె తండ్రికి ఫోన్ చేసి రూ. 3కోట్లు డిమాండ్ చేశారు. వెంటనే ఆ యువతి తండ్రి పోలీసులను సంప్రదించాడు. పామర్రు వద్ద రోడ్డు ప్రక్కన ఆపివుంచిన కారును తాడికొండ ఎస్‌ఐ కేవీ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి ముట్టడించారు. ఆ సమయంలో ఆలీ, నాగరాజు, వెంకన్నలు పరారీకాగా, మంద రవి, పిన్నిబోయిన ప్రసాద్‌లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మిగిలిన నిందితులకు గతంలోనే జీవిత ఖైదు పడింది. మంద రవి హైకోర్టును ఆశ్రయించటంతో కొంత జాప్యం జరిగింది. చివరకు అతనిపై విచారణ పూర్తికాగా సోమవారం జడ్జి పైవిధంగా తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నక్కా శారదామణి ఈ కేసులో ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

నగదు స్వాధీనం

గుంటూరు సిటీ,ఏప్రిల్ 8 : ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ.2,54,180 విలువ గల ఒక కారు, పార్టీ కీ చైన్స్, స్టిక్కర్లు, తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.51,000 నగదు, రూ.2,73,000 విలువ గల 45.5గ్రాముల ప్రిషియస్ ఐటమ్స్‌లను అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల నేపథ్యంలో గుంటూరు జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో ఏప్రిల్ 8 సాయంత్రం 6 గంటల వరకు రూ.2,00,49,180ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను అధికారులు సీజ్ చేశారు.

పాత నేరస్తుడి హత్య

● తాగిన మైకంలో వివాదం ● బీర్ సీసాతో తలపై కొట్టి హత్య..



హతుడు గోపి (ఫైల్)

పొన్నూరుటౌన్, ఏప్రిల్ 8 : తాగిన మైకంలో స్నేహితుల మధ్య చెలరేగిన వివాదం వారిలో పాత నేరస్తుడైన ఒకరి హత్యకు దారితీసిన ఘటన సోమవారం పొన్నూరు పట్టణంలో జరిగింది. 7వ వార్డు డీవీసీ కాలనీకి చెందిన యాజలి గోపి (38) మృతదేహాన్ని స్థానికులు కాలనీలోని డంపింగ్ యార్డ్ వద్ద గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన యువకుడు పాత నేరస్తుడు యాజలి గోపిగా గుర్తించారు. ఐతే గత రాత్రి యాజలి గోపి, మరో ముగ్గురు స్నేహితులు కాలనీలోని అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డు వద్ద మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో వారి మధ్య వివాదం చెలరేగగా గోపిని బీర్ సీసాతో తలపై కొట్టి హత్య చేసినట్లు భావిస్తున్నామన్నారు. హత్యకు గురైన గోపి భవన నిర్మాణ కార్మికుడు. వ్యసనాలకు బానిస కావటంతో భార్య, కుటుంబ సభ్యులు గోపికి దూరంగా ఉంటున్నారు. 2010లో క్యారం బోర్డు ఆట నేపథ్యంలో వివాదం చెలరేగి జరిగిన హత్య కేసులో గోపికి శిక్ష పడింది. 2022లో సత్ ప్రవర్తన కారణంగా గోపికి పర్మినెంట్ పెరోల్ లభించి తిరిగి పొన్నూరు వచ్చి ఒంటరిగానే ఉంటున్నాడు. అర్బన్ సీఐ పీ. భాస్కర్ పలు కోణాలలో దర్యాప్తు సాగిస్తున్నారు.

అమరావతి మద్దతుదారులని గెలిపించాలి

● 1574 వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు



తుళ్ళూరులో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

తుళ్ళూరు, ఏప్రిల్ 8: అమరావతి రాజధానికి మద్దతుగా నిలిచే పార్టీలను, వారి అభ్యర్థులను గెలిపించాలని రాజధాని అమరావతి ప్రాంత రైతులు విజ్ఞప్తి చేశారు. భావితరాల బంగారు భవిషత్‌కు అమరావతి నిర్మాణం, అభివృద్ధి ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. రాజధాని రాజధాని ఉద్యమానికి కొనసాగింపుగా రైతులు, కూలీలు, మహిళలు వారి ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న నిరసన దీక్షలు, ఆందోళనలు సోమవారం నాటికి 1574వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదే శాలను అమలుచేయని ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతా రన్నారు. టీడీపీ ప్రభుత్వమే కొనసాగి ఉంటే రాజధాని నిర్మాణంతో పాటు ఈప్రాంత రైతుల, ప్రజల, యువత భవిష్యత్తు బంగారు మయం అయి ఉండేదన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అమరావతిని చిట్టడవిని చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌ని విచ్ఛిన్నం చేయటానికి ఆర్-5 జోన్ అని పెట్టి, రాజధాని ప్రాంతంతో సంబంధంలేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కుట్ర చేశారన్నారు. ఇప్పటికైనా అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.



భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఓటమి భయంతోనే ఆధారాలు మాయం

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజం

చిలకలూరిపేటఅర్బన్, ఏప్రిల్8: తాడేపల్లిలో సిట్ కార్యాలయ ప్రాంగణంలో పెద్ద మొత్తంలో పత్రాలు దహనం చేయటం, అందులో హెరిటేజ్ పేరు ఉన్న పేపర్లు కూడా ఉండటంతో ఏదో భారీ కుట్ర దాగి ఉన్నట్లు చిలకలూరిపేట ఎన్డీఏకూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తంచేశారు. పట్టణంలోని 8, 9, 11 వార్డుల కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నేతలతో సోమవారం పుల్లారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే సీఎం జగన్ గ్యాంగ్ ఆధారాలు మాయంచేసే పనిలో పడిందన్నారు. కాగితాలు కాల్చి, ఆధారాలు మాయం చేసినంత మాత్రాన చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. వివిధ సర్వే సంస్థల మొదలు సొంత నిఘా విభాగం నివేదికల ప్రకారం రాష్ట్రంలో వైసీపీ ఓటమి ఖాయమని స్పష్టపరుచుకున్న జగన్ ఆయన అక్రమాలను వెలుగులోకి రాకుండా చేయటంకోసం బరితెగించి ప్రవర్తిస్తున్నాడని మండి పడ్డారు. సీఐడీ, సిట్‌లతో విపక్షాలను వేధించిన జగన్ ప్రభుత్వం ఇప్పుడు ఆ కార్యాలయాల్లోనే వివిధ ఆధారాలను మాయంచేసే పనిలో నిమగ్నమైందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే వాటన్నింటిపై దర్యాప్తు చేయిస్తామన్నారు. క్రోసూరులో భాష్యం ప్రవీణ్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. అనంతరం 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బ్రోచర్లను పుల్లారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





సమావేశంలో ఉపాధ్యాయుడు వెంకటశివరామకృష్ణ వర ప్రసాద్, వలంటీర్

ఎన్నికల నిబంధనలు భేఖాతరు

● వైసీపీ సమావేశంలో ఉపాధ్యాయుడు, వలంటీరు

రేపల్లె, ఏప్రిల్ 8 : అభ్యర్థుల ఎన్నికల కార్యక్రమాలలో ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనరాదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా వైసీపీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలలో యథేచ్ఛగా పాల్గొంటున్నారు. శనివారం సాయంత్రం రామకోటిపేట రామాలయం పక్కనగల కల్యాణమండపంలో వైసీపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరం మండలం బోరుమాదిగపల్లి ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు మన్నెం వెంకట శివరామకృష్ణ వరప్రసాద్ పాల్గొన్నాడు. అలాగే నగరం మండలం అద్దంకివారిపాలెంకు చెందిన వలంటీర్ కేసన చైతన్య అంకమ్మతిరుమలరావు కూడా పాల్గొన్నారు. తక్షణమే వీరిపై చర్యలు తీసుకోవాలని తీర ప్రాంతవాసులు కోరుతున్నారు.



సీఎంకి పంపాడానికి సిద్ధం చేసిన పూలను చూపిస్తున్న బాధితులు

పువ్వులు పంపాం.. పరిహారం ఇవ్వండి

● సీఎంకు అగ్రిగోల్డ్ మృతుల కుటుంబాలు విజ్ఞాపన

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 8: అగ్రిగోల్డ్ సంస్థ చేసిన మోసం కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం పువ్వుల్లో పెట్టి ఇంటికి పంపుతానని ఐదేళ్ళ క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహనహన్ రెడ్డి ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని, తక్షణమే ఆ హామీని నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అగ్రిగోల్డ్ బాధితులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ... బాధిత కుటుంబాలచే సీఎం క్యాంపు కార్యాలయానికి పూలను పార్శిల్ ద్వారా పంపించారు. అనంతరం ముప్పాళ్ల మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ఇంతవరక న్యాయం దక్కక పోవడం శోచనీయమన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం దక్కని పక్షంలో పది లక్షల పైచీలకు ఉన్న బాధిత కుటుంబాల్లోని 40లక్షల ఓట్లు వైసీపీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఉగాది సందర్భంగా పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను తమ అసోసియేషన్ ప్రతినిధులు కలవనున్నట్లు తెలిపారు. . కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మహిళా నాయకురాలు దేవి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామపంచాయితీ పరిధిలోని పోస్టుమ్యాన్ షేక్ శిలార్ ఇటీవల ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వ ఉద్యోగి ఒక పార్టీకి కొమ్ము కాయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శిలార్‌ను విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. - **వినుకొండ,**

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	154, 163,174
చికెన్ విత్ స్కిన్	294.00
చికెన్ స్కిన్ లెస్	304.00

1,29,547 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 1,40,056 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,29,547 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 90,599 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18300
నెంబరు. 5	9000	14000
273	9000	12000
341	8000	16000
4884	11000	13000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19500
బ్యాడిగి	9000	16000
దేవనూరు డీలక్స్	8000	16500
తెల్లకాయలు	5000	11000

బాపట్ల వార్తలు

తాగునీటి అవసరాలకు మాత్రమే జలాలు విడుదల : కలెక్టర్


సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, ఏప్రిల్ 8 : నాగార్జునసాగర్ నుంచి విడుదలైన జలాలు బాపట్ల జిల్లాలోకి ప్రవేశించనున్నాయని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జలవనరులు, ప్రాజెక్ట్‌ల అనుబంధ శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి అవసరాలు కొరకు మాత్రమే విడుదల చేసిన జలాలను వృధా చేయరాదని తెలిపారు. పశ్చిమ కృష్ణా డెల్టా కింద కాల్వలకు 1000 క్యూసెక్కుల నీరు విడుదల కాగా 75 ట్యాంక్‌లు, మూడు సమ్మర్‌స్టోరేజి ట్యాంక్‌లను నింపాలన్నారు. నాగార్జున సాగర్ కాల్వల కింద 125 చెరువులు నింపటానికి 800 క్యూసెక్కుల నీరు విడుదలైందన్నారు. నీటి చౌర్యం అరికట్టటానికి మండలస్థాయిలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి చెరువులు నింపేందుకు గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. ఏదైనా ఫిర్యాదులు వస్తే మండల ప్రత్యేకాధికారులే బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడగాడ్పులకు ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో ఉపాధి హామీపనులు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఉద్యోగులందరికి పక్కాగా శిక్షణ ఇవ్వాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో సత్తిబాబు, జలవనరుల శాఖ ఎస్‌ఈ అబుతాలీమ్, ఈఈ మల్లికార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ విద్యాసాగర్, డీపీవో రవికుమార్, ఆర్డీవోలు, ఇంజనీర్లు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

బగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్


రమణమూర్తి దంపతులకు అమ్మవారి చిత్రపటాలను బహుకరిస్తున్న ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 8 : సమాజంలో మంచి, మానవత్వం మిగిలి ఉన్నాయంటే ఎందరో దేవుళ్ళు దేవతలకు మనం చేసే పూజా ఫలాలే ఇందుకు నిదర్శనమని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఎల్.వి.రమణమూర్తి అన్నారు. మండలపరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి సోమవారం ఆయన విచ్చేసి అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వేగ జ్యూయలర్స్ సమర్పించిన ఒకరోజు నామన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. అమ్మవారి దివ్యహోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి, పాలకమండలి అధ్యక్షులు మోదుగుల ప్రభాకరరెడ్డిలు అమ్మవారి చిత్రపటాలను అందజేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగ జ్యూయలర్స్ అధినేత వనమా నవీన్‌కుమార్, శ్యామ్‌సంగ్ శ్రీనివాసరావులు పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీలింగోద్భవ దేవస్థానానికి విచ్చేసి పురాతన కాలం నాటి శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల ఉత్తర్వులపై ఉపాధ్యాయులలో గందరగోళం

బాపట్ల టౌన్, ఏప్రిల్ 8 : రానున్న సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో ఉపాధ్యాయులకు కేటాయించిన బాధ్యతలు క్రమపద్ధతి ప్రకారం జరగలేదని ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌వో సత్తిబాబుకు ఉపాధ్యాయ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ సాధారణంగా ఎన్నికల విధులు కేటాయించేటప్పుడు ఉద్యోగుల సీనియారిటి, క్యాడర్ ప్రాతిపదికన కేటాయిస్తారు. అయితే జిల్లాలో ఇవేమి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులకు ఎన్నికల విధులు కేటాయించారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులు, బాలింతలను ఎన్నికల విధులు నుంచి మినహాయించాలి. గత నెలలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు ఎన్నికల ఉత్తర్వులు అందజేశారని వారిని కూడా ఎన్నికల బాధ్యతలు నుంచి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీనివాస్, కె.సురేష్‌బాబు, జె.వినయ్‌కుమార్, సోషలిజం, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలు : ఎస్ఎఫ్ఐ

బాపట్ల టౌన్, ఏప్రిల్ 8 : కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఆర్య అన్నారు. డీఈవో కె.నారాయణకు సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని గత నెల 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. అయినప్పటికీ బాపట్లలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు తరగతులను పూర్తి స్థాయిలో సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుతేజ, ఆదిత్య పాల్గొన్నారు.

నేడు సోమేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగశ్రవణం

బాపట్ల, ఏప్రిల్ 8 : పట్టణంలో ఉన్న శ్రీ గంగాపార్వతి సమేత శ్రీసోమేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగశ్రవణం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కోళ్ళపూడి శివరామప్రసాద్ తెలిపారు. కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆయన దేవాలయ ప్రాంగణంలో మాట్లాడుతూ పంచాంగశ్రవణ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. స్వామివారి గుడి నిర్మాణం జరుగుతున్నందున భక్తులు సహకరించాలని కోరారు. సమావేశంలో వెదురుపర్తి లక్ష్మణమూర్తి, కొటికం సుబ్బారావుగురుస్వామి, తాళ్ళూరి రామకృష్ణ, ఇనపగోళ్ళ ఏడుకొండలు పాల్గొన్నారు.

భారతజాతికి దిశ,నిర్దేశం చేసిన తెలుగు విప్లవ సాహిత్యం

● విరసం అధ్యక్షుడు, సుప్రసిద్ధ కవి, విమర్శకులు అరసవల్లి కృష్ణ


ప్రసంగిస్తున్న అరసవల్లి కృష్ణ

బాపట్ల, ఏప్రిల్ 8 : తెలుగుసాహిత్యంలో విప్లవ కవిత్వం అడుగిడిన నాటి నుంచి దేశం దశ, దిశ మారిపోయాయని, భారతజాతికి స్ఫూర్తినిచ్చి దిశ, నిర్దేశం చేసిన ఘనత విప్లవ సాహిత్యానికి దక్కుతుందని విరసం అధ్యక్షుడు, సుప్రసిద్ధ కవి, విమర్శకులు అరసవల్లి కృష్ణ అన్నారు. బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో వివేక సర్వీస్ సొసైటీ, ధృతి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెలనెల నందివర్ధనం 91వ సాహిత్య సమావేశం సోమవారం జరిగింది. వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అరసవల్లి కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ భావకవిత్వంలోని కథావస్తువులైన ప్రకృతి, ఆకాశం, వెన్నెలను అదృశ్యం చేస్తూ వాస్తవిక దృష్టి, జనజీవన విధానం, ప్రజల కష్టనష్టాలు కథావస్తువులుగా అభ్యుదయ రచయితల సంఘం పుట్టిందన్నారు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో పునాదులపై భావకవిత్వపు ఛాయిల నుంచి సమసమాజ నిర్మాణానికి అవసరమైన ఉద్యమాలను ఉసిగొలుపుతూ శ్రీశ్రీ, శివసాగర్ వంటి గొప్ప కవుల నుంచి జాలువారిన అభ్యుదయ కవిత్వం జాతిని ప్రేరేపించిందన్నారు. కార్యక్రమంలో వివేకసర్వీస్‌సొసైటీ అధ్యక్షుడు ఎన్‌వివి నాగరాజు, ధృతి సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి, రసరంజని శాస్త్రి, భీరం సుందరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

తెలుగు తల్లి గీత రచయితకు ఘన నివాళి

బాపట్ల టౌన్, ఏప్రిల్ 8 : గేయకవి, పద్యకవి, తెలుగు తల్లి గీత రచయితగా శంకరంబాడి సుందరాచారి గుర్తింపు పొందారని సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. సాహితీ నిలయంలో సోమవారం జరిగిన శంకరాబాడి సుందరాచారి వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా స్కూల్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి అందులో ఇమడలేక కవిగానే వ్యాపకం కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావు, కోశాధికారి ఆదంషఫి, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎన్.కృష్ణ, కస్తూరి శ్రీనివాసరావు, జ్యోతి, భ్రమరాంబ తదితరులు మా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి శంకరంబాడి సుందరాచారి చిత్రపటానికి నివాళులర్పించారు.

రేపు ఏరియా వైద్యశాలలో క్యాన్సర్ వైద్యశిబిరం

బాపట్ల, ఏప్రిల్ 8 : బాపట్ల ఏరియా వైద్యశాలలో బుధవారం క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ తెలిపారు. అమెరికన్ అంకాలజి ఇనిస్టిట్యూట్ గుంటూరు నుంచి ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు ప్రతి నెల 2, 4వ బుధవారాలలో ఏరియా వైద్యశాలలో వైద్య సేవలందిస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు జరిగే ఈ శిబిరాన్ని బాపట్ల పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కలెక్షన్ కింగ్ కోన రఘుపతి

● ఆధారాలతో వస్తా చర్చకు సిద్ధం
● ఎమ్మెల్యే కోనకు వేగేశన సవాల్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 8 : కలెక్షన్ కింగ్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే కోన రఘుపతి అవినీతి చిట్టాతో గడియారస్తంభంసెంటర్‌కు వస్తాను.. చర్చకు మీరు సిద్ధమా అని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కోన అవినీతిని ప్రశ్నించిన నరేంద్రవర్మను కలెక్షన్ ఏజెంట్ అంటూ ఎమ్మెల్యే బహిరంగ విమర్శ చేయటంపై తీవ్రంగా స్పందించిన నరేంద్రవర్మ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా దశాబ్దకాలంగా ప్రజలకు సేవలందిస్తున్న తనతో కోనకు పోలికా అని ప్రశ్నించారు. కలెక్షన్‌కింగ్‌గా పేరు తెచ్చుకున్న ఆయన ఎక్కడ.. పారిశ్రామికవేత్తగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న నా స్థాయి ఎక్కడ అని నరేంద్రవర్మ అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలే తీర్పునిస్తారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు జరిగే ప్రతి పథకాన్ని కొనసాగిస్తామన్నారు. అడుగడుగున అవినీతిమయమైన వైసీపీ పాలనపై ప్రజలు తిరుగుబాటు చేయటం ఖాయమన్నారు. వలంటీర్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదన్నారు. రాష్ట్రంలో పేదలకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించిన ఘనత దివంగత నందమూరి తారకరామారావుదేనని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కోన రఘుపతి ఎన్నికల హామీలను విస్మరించారని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ అన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న బాపట్లను గంజాయిహబ్‌గా మార్చటంలో విజయవంతమయ్యారన్నారు.

నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయకపోగా తీవ్రమైన మనోవేదనకు గురిచేసిన వ్యక్తి ఎమ్మెల్యే కోన రఘుపతికి ఈ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు కె.మణియాదవ్, కె.శ్రీనివాసరాజు, జనసేన నాయకులు లక్ష్మీతులసీకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్, పట్టణపార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మానం విజేత, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న నాగరాజుపాలెం సర్పంచ్

కర్లపాలెం, ఏప్రిల్ 8 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నాగరాజుపాలెం గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో తాగు, సాగునీటి సమస్య తీరుస్తామని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండలంలోని నాగరాజుపాలెంలో ఎన్నికల ప్రచారాన్ని నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో గ్రామసర్పంచ్ షేక్ మస్తాన్‌బి, సర్పంచ్ భర్త ఖాశీంలు నరేంద్రవర్మ ఆధ్వర్యంలో టీడీపీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. మస్తాన్‌బి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చంద్రన్న పాలనలో అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకే తాము టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. మండలంలోని బొలాయిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, శ్రీరామ్‌నగర్, బిడారుదిబ్బ, దుండివారిపాలెంలో సోమవారం ఉమ్మడి అభ్యర్థి నరేంద్రవర్మ ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, నక్కల వెంకటస్వామి, ఏపూరి భూపతిరావు, పిట్ల వసంతరెడ్డి, కళ్ళం హరినాధరెడ్డి, నామన శివన్నారాయణ, షేక్.బాజి, జనసేన నాయకులు గోటిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, మాడసాని బాలాజి, బీజేపీ,జనసేన తె.దె.పానాయకులు పాల్గొన్నారు. కర్లపాలెం మండలంలోని టీడీపీ కార్యాలయంలో మండలాధ్యక్షులు ఏపూరి భూపతిరావు, దొప్పలపూడి రాజశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చింతాయపాలెం గ్రామం నుంచి వైసీపీ నాయకులు 12 మంది సోమవారం నరేంద్రవర్మ సమక్షంలో టీడీపీలో చేరారు. నరేంద్రవర్మ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కనపర్తి కాంతయ్య, కొంద్రు ప్రసాద్, కాగిత అలెగ్జాండర్, గోనే రమేష్, గజ్జలపూడి మేషేక్, కాగిత ప్రేమియ్య, చల్లపల్లి ఏసుబాబు, మిక్కిలి ప్రవీణ్, గొర్రెముచ్చు దిలీప్, చల్లపల్లి ప్రసాద్, కాగిత జీవరత్నం, చల్లపల్లి తేజ ఉన్నారు.


వేగేశన సమక్షంలో టీడీపీలో చేరిన నాగరాజుపాలెం సర్పంచ్ మస్తాన్‌బి, భర్త కాశీం

సమస్యలు కావాలా.. సంక్షేమం కావాలా

● మాజీ మంత్రి నక్కా ఆనందబాబు
● హారతులిచ్చి ఆశీర్వదించిన మహిళలు


మూల్పూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆనందబాబు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్

అమృతలూరు, ఏప్రిల్ 8 : సమస్యలు కావాలా - సంక్షేమం కావాలా అనేది ప్రజలు తేల్చుకోవాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మండలపరిధిలోని మూల్పూరులో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ దళితులకు చెందిన 27 పథకాలను జగన్మోహన్‌రెడ్డి రద్దు చేశాడని తెలిపారు. రాజ్యాంగంలోనే మనకు సబ్‌ప్లాన్ ఉన్నదని ఆలాంటి సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన ఘనుడు జగన్ అన్నారు. గంజాయి హబ్‌గా రాష్ట్రంను మార్చాడన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను చేశాడని, జగన్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే చదువుకునే ప్రతి ఆడపిల్లకు అమ్మఒడి ఇస్తామని అన్నారు. మహిళలకు 3 ఉచిత సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం కింద నెలకు రూ.3 వేలు సాయం అందించనున్నట్లు చెప్పారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 5 సంవత్సరాల్లో సమస్యలు తప్ప సంక్షేమం లేదన్నారు. యువకులు నాసిరకం మద్యం తాగి చనిపోతున్నారని, లక్షల మంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు. ఈ ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నించారు. సంక్షేమానికి మారుపేరు చంద్రబాబు అని, చంద్రబాబును గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి అన్నారు. గ్రేస్ ఫౌండేషన్ ఛైర్మన్ షాలెంరాజు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ ద్వారా మాత్రమేనని అన్నారు. తొలుత గ్రామస్థులు బాణసంచా, తప్పెట్లు, గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టి తీశారు. జనసేన నాయకులు ఊసా రాజేష్, అనూరాధ, నియోజకవర్గస్థాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆనందబాబు, కృష్ణప్రసాద్‌లకు హారతులు ఇస్తున్న మహిళలు

ఐజీని కలిసిన బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్


రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, ఏప్రిల్ 8 : గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠిని బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఐజీని గుంటూరు రేంజ్ కార్యాలయంలో కలిసిన ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల జిల్లా పరిస్థితులను గురించి వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలు గురించి చర్చించారు.

కూటమిల ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 8 : వచ్చేఅసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ బలపరిచి కూటమి అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లకు తమ అమూల్యమైన ఓటు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని వేగేశన నరేంద్రవర్మ సతీమణి హరికుమారి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని కప్పలవారిపాలెం, గడ్డంవారిపాలెం గ్రామాలకు చెందిన రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లను, ఆయా గ్రామపెద్దలను, ఇంటింటికెళ్ళి మండల, గ్రామ టీడీపీనాయకులు, తెలుగు మహిళలు కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో ఖాజీపాలెం మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, యువనాయకుడు కొత్తపల్లి పృధ్వీరాజు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దండు శ్రీనివాసరాజు, గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎండీ అప్జల్, టీడీపీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఖాశీం, మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కలకోట కిషోర్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకరరెడ్డి, మాజీ ఎంపీపీ బొలగాని సులోచన నారాయణ, కొత్తపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు స్వామిరెడ్డి, మాజీ సర్పంచ్ దోమా నాగేశ్వరరెడ్డి, చందోలు గ్రామ టీడీపీ యువనాయకుడు సయ్యద్ నిజాం, రైల్వే బోర్డు మాజీ సభ్యులు, టీడీపీనాయకులు ఎస్.ఎం.నియాజీ, మండల బీసీ సెల్ అధ్యక్షులు పందరబోయన విష్ణువర్ధన్, మంతెనవారిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు మురళీ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మద్దాల డేవిడ్, చందోలుగ్రామటీడీపీ అధ్యక్షులు మహ్మద్ రజాక్, మండలమైనార్టీనాయకులు షేక్.మీరా తదితరులు పాల్గొన్నారు.


వేగేశన నరేంద్రవర్మ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేస్తున్న వేగేశన హరికుమారి

చంద్రన్న పాలనలోనే బీసీలకు భద్రత

చుండూరు, ఏప్రిల్ 8: చంద్రన్న పాలనలో బీసీ వర్గాల అభ్యున్నతికి, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు బీసీ సంఘ నాయకులు రావిపాటి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం రాత్రి పెనుగుదురుపాడు జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బీసీల కోసమే ప్రత్యేక పథకాలు చేపట్టి వారి ఆర్థిక ఉన్నతికి, సామాజిక గుర్తింపునకు ఎంతగానో కృషి చేశారన్నారు. జనసేనపార్టీ జిల్లా నాయకుడు పాగోలు రమేష్‌బాబు మాట్లాడుతూ టీడీపీ విజయంతోనే బీసీ వర్గాలకు ఉన్నతి లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూదేటి ఎల్లారెడ్డి, రుద్రపాటి బుచ్చిబాబు, అడపా మల్లేశ్వరి, పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ బీసీ సంఘాల ఉపాధ్యక్షుడు బీమవరపు శ్రీమాన్, రాయపాటి శ్రీనివాసరావు, చింతలపూడి శోభన్‌బాబు, అడపా బుజ్జి, మణి, మోర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న పాగోలు రమేష్‌బాబు

కోరుతాడిపర్రులో ...

అమృతలూరు, ఏప్రిల్ 8: బీసీలను అన్ని విధాలుగా ఆదు కునే ఏకైక పార్టీ తెలుగుదేశం అని పలువురు పేర్కొన్నారు. సోమవారం మండల పరిదిలోని కోరుతాడిపర్రులో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల కోసం ప్రత్యేక డిక్లరేషన్‌ను అమలు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో యలవర్తి బ్రహ్మానందం, బట్టు మల్లిఖార్జునరావు, రాయన ప్రసాద్, చిలువోల్లంక చంద్రం, కైతేపల్లి రాంబాబు, బేతాళ కిరణ్, మాధ్యూస్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు

బాపట్ల, ఏప్రిల్ 8 : మండలంలోని చెరువుజమ్ములపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త శైలశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీడీపీవో బి.శైలజ, ఏసీడీపీవో లక్ష్మీపార్వతి పాల్గొని కార్యక్రమం విశిష్టత గురించి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ త్రివేణి, కార్యకర్తలు శైలశ్రీ, టిమోర రాణి, మేర్సీ పద్మావతి, ఉదయలక్ష్మి, కోటేశ్వరమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నల్లమోతువారిపాలెంలో ఎమ్మెల్యే కోన ప్రచారం

కర్లపాలెం, ఏప్రిల్ 8 : మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రచారం నిర్వహించారు. కుంటా సూరయ్య, కిరణ్, అమీర్‌బేగ్, కొండలురెడ్డి, పలుగ్రామాల, పేరలి సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు(ఆదాం), మండల కన్వీనర్ ఏడుకొండలు, బెనర్జి, పరమానందకుమార్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కావాలంటే బాబు సీఎం కావాలి

● నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేశ్


తండ్రి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అఖిలేశ్

అమృతలూరు, ఏప్రిల్ 8: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నక్కా అఖిలేశ్ తెలిపారు. వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి నక్కా ఆనందబాబుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. కోరుతాడిపర్రులో జరిగిన ప్రచారంలో ఇంటింటా తిరుగుతూ తన తండ్రికి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ తప్పని సరిగా అధికారంలోకి రావాలని కోరారు. యలవర్తి బ్రహ్మానందం, చిలకపాటి మధుబాబు, యలమంచిలి జగన్మోహనరావు, కోసరాజు దేవకుమార్, పావులూరి హేమచంద్, సురేష్, వెలినేని ప్రసాద్, కొడాలి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో యువత తీవ్రంగా నష్టపోయారు

చుండూరు, ఏప్రిల్ 8: రాష్ట్రంలో విద్యావంతులైన యువత ఈ ఐదు సంవత్సరాల జగన్ పాలనలో తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేశ్ అన్నారు. సోమవారం తొట్టెంపూడిలో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులతో మాట్లాడుతూ జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ప్రధానంగా విద్యావంతులైన యువత ఉపాధి అవకాశాలు లేక చదివించిన తల్లిదండ్రులకు భారంగా మారామని బాధను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులు కూడా జగన్ పాలనలో పంట పెట్టుబడులు కూడా కల్పించలేకపోవడంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూదేటి ఎల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కొండారెడ్డి, ఆరిగ రాజశేఖర్‌రెడ్డి, లంకపోతు అప్పిరెడ్డి, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, వీరేంద్ర, బాలకోటిరెడ్డి, కొల్లి శ్రీనివాసరెడ్డి, భూషణం, వీరేంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి కోసమే కూటమి ఏర్పాటు

● టీడీపీ అధికార ప్రతినిధి విజయబాబు

వేమూరు, ఏప్రిల్ 8: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధితో పాటు ప్రగతిని సాధించేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా ఏర్పడినట్లు బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతిని ధి జొన్నలగడ్డ విజయబాబు తెలిపారు. సోమవారం వేమూరు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి స్వార్థపూరిత రాజకీయంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రతి ఓటరు చైతన్యవంతులై జగన్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాజేష్ మాట్లాడుతూ టీడీపీ, బీజేపీతో కలసి జనసేన పార్టీ కూటమిగా ఏర్పడడానికి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సుపరిపాలన కోసం ఉమ్మడి అభ్యర్థులైన అసెంబ్లీ అభ్యర్థి ఆనందబాబును, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను అఖండ మెజారి టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయబాబు, రాజేష్ తదితరులు

నేడు దేవాలయాల్లో ఉగాది వేడుకలు

భట్టిప్రోలు, ఏప్రిల్ 8 : తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని దేవాలయాల్లో క్రోధి నామ సంవత్సర వేడుకలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి దేవాలయాల్లో స్వామిని భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాటు చేశారు. మండలంలోని పెదపులివర్రు గ్రామంలో ఉన్న శ్రీ భూనీళా సమేత శ్రీ వరదరాజస్వామి దేవస్థానంలో ఉదయం నుంచి ఉగాది ఆస్థానము, పంచాంగ శ్రవణం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని దేవాలయాల్లో క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగనున్నాయి. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ఆధ్యాత్మిక ప్రవచనం గావిస్తూ శ్రీ మహావిష్ణువు మత్స్యావతారంలో వేదాలను రక్షించిన రోజున ఉగాది పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రోజులు ఆధ్యాత్మిక కలిగిన వసంత నవరాత్రుల్లో అన్ని రామాలయాల్లో ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు సాయంత్రం ఏడు గంటల నుంచి శ్రీరామ జయరామ జయ జయ రామ విజయ మంత్రం జపించాలని, భజన సంకీర్తనలు, సత్సంగాలు నిర్వహించాలని కోరారు.

ఆనందబాబు విజయం కోరుతూ ప్రచారం


కొల్లూరు ఒకటవ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

కొల్లూరు, ఏప్రిల్ 8: వేమూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తరపున టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంత్రం కొల్లూరులో టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు ఇం టింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి ఆనందబాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, బాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాల ను ఓటర్లకు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, జనసేన మండల కన్వీనర్ బొందలపాటి చలమయ్య, పార్టీ నాయకులు యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రాంబాబు, కొడాలి నారాయణ, గుమ్మడి శివ, పోతుమర్తి మల్లేశ్వరరావు, కోగంటి శివవెంకటేశ్వరరావు, జీఎల్‌జీ భగవాన్, ఎన్నారై మణికంత, కొత్తపల్లి మధు, కాసరనేని మోహన్, వెలివెల శ్రీరా ములు, సుంకర రాంప్రసాద్, గొరికపూడి ప్రసాద్, వేములపల్లి మోహనకృష్ణ, జనసేన నాయకులు సమ్మెట దుర్గాప్రసాద్, ఈమ ని పవన్‌కుమార్, కోలా కుమార్, మహిళా కార్యకర్తలు మణి, రజిని టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వలసల జోరు



ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన నాగులపాలెం ఎస్సీ కాలనీవాసులు, ఆదిపూడి ఎస్సీ సోదరులు, బాపయ్య నగర్ అగ్నికుల క్షత్రియులు

» ఏలూరికి మద్దతుగా ఊళ్లకుఊళ్లు

» కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

పర్చూరు, ఏప్రిల్ 8 : పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు ఊపందుకుంది. ఊళ్లకుఊళ్లు తరలి వచ్చి సైకిలెక్కుతున్నారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జనం జై కొడుతున్నారు. తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి ఏలూరి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ప్రతినిత్యం వందల సంఖ్యలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం ఇందుకు నిదర్శనం. సోమవారం పర్చూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు.

నాగులపాలెం ఎస్సీ కాలనీ..

పర్చూరు మండలం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిలో దుడ్డు సంజయ్‌బాబు, ఏజర్ల చిన్నబాబు, డీ సత్యంబాబు, సతీష్, తేళ్ల వినయ్, వికాస్, గనిపిశెట్టి సాగర్, నగరికంటి కపిల్, కూరాకుల సునీల్, కూరాకుల రాంబాబు, బడుగు మిల్టన్, తెనాలి బెంజిమెన్, సాధు మోషే, దాసి జీవన్, కొమ్ము ఏసోబు, నలతోటి మార్కు, ఏజర్ల ప్రసాద్ జన్, రుద్రపాటి వీరయ్య, షేక్ అల్లు, రుద్రపాటి అన్నారావు, బత్తుల కిరణ్, సాధు కల్యాణ్, మిక్కిలి సన్నిబాబు ఉన్నారు.



జొన్నతాళి నుంచి..

జొన్నతాళి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. చేరినవారిలో ఏలూరి వెంకటేశ్వర్లు, మురారి చిన్నశ్రీనివాసరావు, మురారి వెంకట్రావు, ఏలూరి లంచవయ్యా తిరుపతిరాయుడు, చిన్నవీరస్వామి, శ్రీనివాసరావు ఉన్నారు.

ఆదిపూడి గ్రామం...

కారంచేడు మండలం ఆదిపూడి గ్రామానికి చెందిన పలువురు నాయకులు టీడీపీ చేరారు. చేరిన వారిలో బత్తుల రామారావు, పారి ఏసు పాదం, ధరరాజు పల్లి నాగరాజు, గొర్రెపాటి రోశయ్య, పారి వినోద్ ఉన్నారు.

చిన్నగంజాం....

చిన్నగంజాం బాపయ్య నగర్‌కు చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఏలూరి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొక్కిలిగడ్డ పోలయ్య, కొక్కిలిగడ్డ ఆక్కేశ్వరరావు, ఐల ఆంజనేయులు, అంకయ్య, భూమిడి రవీంద్ర, కొక్కిలిగడ్డ రాజారావు, ఐల శ్రీను, కొక్కిలిగడ్డ పరిశుద్ధరావు, వల్లభూని నరేంద్ర, రేవు ఆదినారాయణ, ఏడుకొండలు, కొక్కిలిగడ్డ మరియమ్మ, రేవు లావణ్య, బ్రహ్మయ్య, వల్లభనేని ఆదాం, బాల, ఐల వెంకటమ్మ, శేషమ్మ లక్ష్మీ, సంకె నారాయణ ఉన్నారు.

కడవకుదురు ఎస్సీ కాలనీ..

కడవకుదురు ఎస్సీ కాలనీకి చెందిన దోమందుల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, చిలక స్వప్నకుమార్, సుంకర వినోద్ కుమార్, కుమ్మ ఆదాములు, బలసారిసోమయ్య, మురుకుపూడి మధుబాబు, పంది లాజర్, పంది మంగయ్య, చుండూరి నరేష్, రేపూరి పౌలు, కత్తి పుల్లారావు, రేపూరి అజేయ్, చిలకా నవీన్, కొమ్ము రాజారావు, గాలి ప్రకాష్, కొమ్ము సుబ్బారావు, కత్తి చిన్నగాలి సుబ్బారావు, సుంకర కోటేశ్వరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవీందర్

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ఎన్నికల అధికారి, ఆర్డీవో రవీందర్

పర్చూరు, ఏప్రిల్ 8 : అత్యవసర సర్వీస్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో అత్యవసర సర్వీస్ ఉద్యోగుల ప్రతనిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అత్యవసర సర్వీస్ ఉద్యోగులు తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి డిపార్టుమెంట్ వారికి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈసీ ఆదేశాల మేరకు ఫారం -12డీని అందజేస్తారన్నారు. ఆర్వో కార్యాలయాల్లో ఉండే కేంద్రాల్లో ఓటును వినియోగించుకునేందుకు డిపార్టుమెంట్ అధికారులు సహకరించాలని ఆర్డీవో తెలిపారు. సమావేశంలో పర్చూరు ఏఆర్వో సీహెచ్.సుబ్బయ్య, కారంచేడు మెహర్‌బాబు, చిన్నగంజాం ఫణీంద్ర బాబు, ఇంకొల్లు ప్రమీల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆనందంగా..ఆరోగ్యంగా ఉండాలి

ఎఫర్ట్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం



పంచాంగ శ్రవణం చేస్తున్న సీతారామాచార్యులు

మార్టూరు, ఏప్రిల్ 8 : ఉగాది పండుగను పురస్కరించుకొని సోమవారం రాత్రి ఎఫర్ట్ కార్యాలయంలో రోటరీ క్లబ్, శ్రీకారం కళా పరిషత్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన ఆచార్యులు ఐనవోలు సీతా రామాచార్యులు కొత్త సంవత్సర పంచాంగ శ్రవణాన్ని చదివి ప్రజలకు వివరించారు. ఉగాది పండుగ తీపి, చేదు కలయిక అని, కొత్త ఏడాదిలో ప్రజలందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆయన భగవంతునికి విన్నవించారు. అనంతరం శ్రీకారం కళాపరిషత్ కళాకారులు పాటలు, గేయాలతో అలరించారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు తీసుకురావాలని కళాకారులు ఆకాంక్షించారు. భోజన కార్యక్రమంతో ముగిసింది. కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, శ్రీకారం కార్యదర్శి జాష్టి అనూరాధ, రోటరీ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు, జాష్టి సాంబశివరావు, ఎం.ఈశ్వరప్రసాద్, శానంపూడి లక్ష్మయ్య పాల్గొన్నారు.



పూనూరులో కవాతు చేస్తున్న పోలీసులు

కేంద్ర బలగాల పర్యటన

యద్దనపూడి, (మార్టూరు) ఏప్రిల్ 8: యద్దనపూడి మండలంలో సోమవారం కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు పర్యటించారు. మార్టూరు రూరల్ సీఐ సాతీరామ్, యద్దనపూడి ఎస్ఐ జీవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు గ్రామాలలో కవాతు నిర్వహించారు. పోలూరు, చిమటావారిపాలెం, మున్నంగివారిపాలెం, తను బొద్దివారి పాలెం, పూనూరు గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో శాంతియుతమైన వాతావరణానికి భంగం కలిగించే వ్యక్తులపై చర్యలుంటాయని సీఐ తెలిపారు. పోలీసులు గ్రామాలలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘాతో ఉన్నారని, అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై దృష్టి సారించామని, ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సీఐ ప్రజలకు సూచించారు.



ప్రచారం నిర్వహిస్తున్న యువ నేత కమల్‌కిషోర్

గొట్టిపాటిని ఎమ్మెల్యేగా గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో యువనేత బాబీ

బల్లికురవ, ఏప్రిల్ 8 : నిత్యం ప్రజలతో ఉంటూ రెండు దశాబ్దాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) కోరారు. మండలంలోని గొర్రెపాడు గ్రా మంలో టీడీపీ కూటమి అభ్యర్థి రవికుమార్‌కు మద్దతుగా బాబీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాబుష్యూరిటీ పథకాలతో పేదలు, ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గొట్టిపాటిని గెలిపించాలని బాబీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ నేతలు ముంద్రు దానయ్య కల్లూరి రమేష్, పాపసాని రాఘవ, మక్కెన స్వాములు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరల తగ్గింపులో వైసీపీ విఫలం

» యువనేత హర్షవర్ధన్

» తండ్రి కోసం తనయుడి ప్రచారం



పరిటాలవారిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న యువతనేత హర్షవర్ధన్

సంతమాగులూరు, ఏప్రిల్ 8 : ఐదేళ్లుగా రాష్ట్రంలో నిత్యావరసర సరుకుల ధరలను అదుపు చేయడంలో వైసీపీ పూర్తిగా విఫల మైందని యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ సోమవారం మండలంలోని పరిటాలవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకూ నాన్న ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, మున్ముందు మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని హర్షవర్ధన్ అన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, టీడీపీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. పన్నులు, చార్జీలు పెంచనని హామీలు గుప్పించిన జగన్ అధికారంలోకి రాగానే ప్రజలపై ఎడా పెడా బస్సు, విద్యుత్ చార్జీలు పెంచి వాతలు పెట్టారన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అమలయ్యాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులుగా డిపర్తి వెంకట్రావు, అట్లాచిన వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దూపాటి ఏసోబు, ఆలూరి శ్రీనివాసరావు, వసంత వేణుబాబు, తెలప్రోలు రమేష్, పెద వెంకటరెడ్డి, పార్లమెంట్ మహిళా కార్యదర్శి నాగబోతు సుజాత, కోణికి గోవిందమ్మ, శ్రీనివాసరావు, అయినాల గోపి, అయినాల మారుతి, ఆంజనేయులు, వాసిరెడ్డి, రాజశేఖర్, శ్రీను, వెంకట్రావు, ఏడుకొండలు, అశోక్, శ్రీను, జనసేన మండల అధ్యక్షుడు రామాంజి, జిల్లా కార్యదర్శి చల్లా కృష్ణ, పార్టీ అనుబంధం భాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

- అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వాలి
- 6వ డివిజన్‌లో దామచర్ల ఇంటింటి ప్రచారం



ఆరో డివిజన్‌లో మహిళలతో మాట్లాడుతున్న దామచర్ల

ఒంగోలు (కార్పొరేషన్) ఏప్రిల్ 8 : అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అడుగులు ముందుకు వేస్తున్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఒంగోలు టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ కోరారు. సోమవారం నగరంలోని 6వ డివిజన్‌లో దామచర్ల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, అన్నీ వర్గాల సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. మూడు వేలు ఫించన్‌ఇస్తానని అబద్ధాలు చెప్పిన జగన్ రెడ్డి, ఆ మాట నిలబెట్టుకోవడానికి ఐదేళ్ళు పట్టిందన్నారు. విడతలవారీగా పింఛన్ సొమ్ము పెంచి, ప్రజలను మోసం చేసిన వ్యక్తి సైకో జగన్ రెడ్డి అని విమర్శించారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో తనను గెలిపించి మరోసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే అర్హులైన పేదవారికి 2 సెంట్లు భూమి, వైసీపీ పాలనలో నిర్లక్ష్యంగా వదిలేసిన టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి, అందరికీ అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలు దామచర్లకు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అలాగే స్థానిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దామచర్ల వెంట నడిచారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోసూరి శ్రీను, స్థానిక నాయకులు గుర్రం శ్రీను, కుట్టుబోయిన శ్రీను, ఆవుల శ్రీను, శ్రీరాములు, పార్టీ జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

మాగుంట, దామచర్ల ఉగాది శుభాకాంక్షలు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 8 : ఒంగోలులోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను జిల్లా ప్రజానీకం కొత్తలక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని మాగుంట ఆకాంక్షించారు.

మద్దిసీతాదేవినగర్, విద్యానగర్‌లో టీడీపీ శ్రేణుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

మార్టూరు, ఏప్రిల్ 8 : వైసీపీని ఇంటికి పంపి, టీడీపీకి అధికారం కట్టపెట్టాని టీడీపీ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక మద్ది సీతాదేవినగర్, విద్యానగర్, మద్ది సత్యం కాలనీలలో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అన్ని వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయని తెలిపారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలతో మహి ళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో మూడోసారి ఏలూరి సాంబశివరావును ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మార్టూరులో ఏలూరి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, షేక్ రజాక్, కమ్మ శివ నాగేశ్వరావు, తగెళ్ల ఆంజనేయులు, జంపని సాంబశివరావు, ఉప్పు గురవయ్య, జంపని రాధ, ఉప్పుటూరి రమాదేవి, కస్తూరి, శారద, అరుణ, లక్ష్మి పాల్గొన్నారు.

శింగరకొండలో కదలీ ఫలార్చన



అద్దంకి, ఏప్రిల్ 8 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం కదలీ ఫలార్చన నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం, అభిషేకం నిర్వహించారు. 11 ఆవృత్తాలుగా వేదపండితులు, అర్చకులు అరటిపండ్లతో కదలీ ఫలార్చన నిర్వహించారు. ప్రసన్నాంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

ఉద్యోగాలకు 45 మంది విద్యార్థుల ఎంపిక

చీరాల, ఏప్రిల్ 8 : సెయింట్ ఆన్స్ కళాశాలలో సోమవారం టీవీఎస్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 45 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ క్రమంలో ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్వీ రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక అభివృద్ధి



మహిళలకు మిషన్లు అందజేసిన రోటరీ సభ్యులు

పర్చూరు, ఏప్రిల్ 8 : మహిళలు స్వయం శక్తితో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే రోటరీ కుట్టు శిక్షణను ఏర్పాటు చేయడం అభినందనీయమని తానా ప్రతినిధి కొల్లా అశోక్‌బాబు అన్నారు. పర్చూరు రోటరీ చేపడతున్న పలు సేవా కార్యక్రమాలను అయన కొనియాడారు. సోమవారం రోటరీ భవన్‌లో 100 రోజుల కుట్టు శిక్షణ పొందిన 40 మంది పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అశోక్ అందజేశారు. ప్రోగ్రాం సమన్వయకర్త, క్లబ్ ఒకేషనల్ చైర్మన్ రావి సత్యనారాయణ మాట్లాడుతూ రోటరీ సేవలను గుర్తించి ఆర్థిక సాయం అందజేసిన తానా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ ప్రతినిదులు పాబోలు ఉదయ భాస్కర్, కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రమేష్ చంద్ర, రాజ గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటా ప్రసన్న, కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు, శిక్షకులు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు పంచాంగ శ్రవణం

పంగులూరు, ఏప్రిల్ 8 : మండలంలోని చందలూరు గ్రామంలోని శ్రీ చెన్న కేశవస్వామి ఆలయ ప్రాంగణంలో 9వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు పంచాంగ శ్రవణం జరుగుతుందని ఆలయ అర్చకులు పర్చూరి రఘునాథాచార్యులు తెలిపారు. క్రోధి నామ సంవత్సరం ఉగాది సర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందూ కళాశాల ఆంధ్రోపన్యాసకులు, ట్రస్ట్‌బోర్డు సభ్యుడు బ్రహ్మశ్రీ నందనవనం శ్రీనివాసరావు పంచాంగకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం



వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

చీరాల, ఏప్రిల్ 8 : ఆర్య, వైశ్యులకు ఎప్పుడు అండగా ఉంటామని, ప్ర శాంత వాతావరణం కొనసాగిస్తామని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నా రు. స్థానిక ఎంజీసీ మార్కెట్‌లోని అమ్మవారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, పూటుకూరి ఏకాంబరేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.1,85,450 స్వాధీనం



నగదును సీజ్ చేస్తున్న ఎస్ఐ

చినగంజాం, ఏప్రిల్ 8 : చినగంజాం సమీపంలోని టోల్ ప్లాజా బోర్డర్ చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో నగదును పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గిద్దలూరు మండలం తిమ్మాపురం నుంచి కర్లపాలెం మండలం యాజలి వెళ్తున్న లగేజీ వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో రూ.1,85,450ని గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవర్ చిలకా రామాంజనేయులు యాజలి గ్రామంలో మిరపకాయలు కొనుగోలు నిమిత్తం నగదు తీసు కెళ్తున్నట్లు చెప్పారన్నారు. గిద్దలూరు మండలం దిగువమిట్ట గ్రామానికి చెం దిన సమ్మెట విజ్ఞాన్‌రెడ్డి సూచన మేరకు కర్లపాలెం మండలం ముండివారిపాలెం గ్రామానికి చెందిన మిరపకాయల దళారీ రవీంద్రారెడ్డి వద్ద మిరపకాయలు కొనుగోలు చేసేం వెళ్తున్నట్లు వాహన డ్రైవర్ చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు. నగదుకు సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

8 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 8 : మండలంలోని కనకనాగారపమ్మ ఆలయం రోడ్డు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 8 ట్రాక్టర్లను వేటపాలెం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఆ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే

సీఐ సోమశేఖర్

చీరాలటౌన్, ఏప్రిల్ 8 : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, తప్పు చేస్తే చర్యలు తప్పవని టూటౌన్ సీఐ సోమశేఖర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ జేతపూడి ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎన్నికల దృష్ట్యా సోమవారం ప్రత్యేక పోలీసు బలగాలతో స్టేషన్ పరిధిలో సీఐ రూట్ మార్చ్ నిర్వహించారు. రామనగర్, ఆదినారాయణపురం, న్యూకాలనీ ప్రాంతాలలో విస్తృత తనిఖీలను చేశారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీషీటర్లకు వారి ఇళ్ల వద్ద కౌన్సెలింగ్ ఇచ్చారు. మంచి ప్రవర్తనతో సాగాలన్నారు. కేసుల్లో ఇరుక్కుని జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకోవద్దని హితవు పలికారు. ఓటర్లకు పూర్తి రక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, బీఎస్ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.